

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని ప్రజలకు,
బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు
దసరా - దీపావళి
శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
అందెల శ్రీరాములు యాదవ్
బిజెపి ఇన్‌చార్జి, మహేశ్వరం నియోజకవర్గం
బడంగ్‌పేట్ బి.జె.పి కార్పొరేటర్లు
జెనిగె పద్మా ఐలయ్య యాదవ్
2వ వార్డు కార్పొరేటర్, అల్మాస్‌గూడ
రామిడి మాధురి వీరకర్ణా రెడ్డి
3వ వార్డు కార్పొరేటర్, అల్మాస్‌గూడ
దడిగె శంకర్
6వ వార్డు కార్పొరేటర్, గుర్రంగూడ
గడ్డం లక్ష్మారెడ్డి
7వ వార్డు కార్పొరేటర్, గుర్రంగూడ
గూడెపు ఇంద్రసేన
8వ వార్డు కార్పొరేటర్, నాదర్‌గుల్
నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్
9వ వార్డు కార్పొరేటర్, నాదర్‌గుల్
రామోజీ అమితా శ్రీశైలం చారి
19వ వార్డు కార్పొరేటర్, నాదర్‌గుల్
బంగారి అనితా ప్రభు
21వ వార్డు కార్పొరేటర్, బడంగ్‌పేట్
తోట శ్రీధర్ రెడ్డి
27వ వార్డు కార్పొరేటర్, నాదర్‌గుల్
గౌర రమాదేవి శ్రీనివాస్
32వ వార్డు కార్పొరేటర్, బడంగ్‌పేట్



బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాయకులకు,
కార్యకర్తలకు, ప్రజలకు, కాలనీల ప్రతినిధులకు
దసరా - దీపావళి
శుభాకాంక్షలు
ఆకాష్ ఆనంద్
జాతీయ ప్రధాన కార్యదర్శి, బి.ఎస్.పి.
కాంజ గౌతమ్
ఎం.పి, బి.ఎస్.పి.
శ్రీమతి చిగిరింత పారిజాతా నర్సింహ్మ రెడ్డి
బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్
టిపిసిసి ప్రధాన కార్యదర్శి
ఇబ్రాం శేఖర్
బడంగ్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్
RO
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు
కో-ఆప్షన్ సభ్యులు
"ఆంధ్రజ్యోతికి" 22వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
పానుగంటి లక్ష్మీనారాయణ
కాంట్రాక్టర్, బడంగ్‌పేట్
పి. దామోదర్ రెడ్డి
కాంట్రాక్టర్, బడంగ్‌పేట్
టి. శేఖర్ రెడ్డి
కాంట్రాక్టర్, బడంగ్‌పేట్



"ఆంధ్రజ్యోతికి" 22వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే
శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి గారికి
హార్దిక జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీమతి చిగిరింత పారిజాతా నర్సింహ్మ రెడ్డి
బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్
టిపిసిసి ప్రధాన కార్యదర్శి
బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాయకులకు,
కార్యకర్తలకు, ప్రజలకు,
కాలనీల ప్రతినిధులకు
దసరా - దీపావళి
శుభాకాంక్షలు
శ్రీ చిగిరింత నర్సింహ్మా రెడ్డి
కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్
మాజీ వైస్ చైర్మన్ బడంగ్‌పేట్ మున్సిపాలిటీ
బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



నో ప్రాబ్లమ్.. ఫోన్ పే చేయండి

కూటికోసం కోటి విద్యలు అన్న సామెత అక్షరాల ఈ గంగిరెద్దు యజమానికి చక్కగా సరిపోతుంది. మల్కాజిగిరి పుర వీదుల్లో గంగిరెద్దుతో తిరుగుతూ బిక్షాటన చేస్తోన్న ఓ యువకుడు అందరూ తమవద్ద చిల్లర డబ్బులు లేవంటూ చెపుతున్నారని.. అందుకే ఈ నయాట్రెండ్ ఏకంగా గంగిరెద్దుకు పేటిఎం క్యూ ఆర్ కోడ్‌ను అమర్చాడు. చిల్లర డబ్బులు లేవని ఎవరైనా అంటే.. 'నో ప్రాబ్లం ఫోన్‌ఫే చేయండి' అంటూ తన బిక్షాటన చేయడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. - మల్కాజిగిరి, ఆంధ్రజ్యోతి





చార్జింగ్ పెట్టిన ఎలక్ట్రిక్ బైక్‌కు మంటలు

- దగ్ధమైన మరో ఐదు బైకులు, మూడు సైకిళ్లు

అల్వాల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): చార్జింగ్ పెట్టిన ద్విచక్ర వాహనం నుంచి వెలువడిన మంటలు మరో ఐదు వాహనాలకు అంటుకొని పూర్తిగా ధ్వంసమైన సంఘటన శుక్రవారం అల్వాల్ పోలీసస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హస్మత్‌పేట్ అంజయ్యనగర్‌లోని మనోవికాస్‌నగర్‌లో నివాసం ఉండే దిలీప్‌కుమార్ శుక్రవారం రాత్రి తన ఇంటి ముందు నిలిపిన ఎలక్ట్రిక్ బైక్‌కు చార్జింగ్ పెట్టాడు. పార్కింగ్ స్థలం నుంచి మంటలు వస్తుండటంతో స్థానికులు అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో మరో మూడు ఎలక్ట్రికల్ బైకులు, ఒక పల్సర్ వాహనం, ఒక యాక్టివా, రెండు సైకిల్‌లు దగ్ధమయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


























కొత్తపేటలోని అష్టలక్ష్మీ ఆలయంలో అమ్మవారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

అష్టలక్ష్మీ ఆలయంలో ఆధ్యాత్మిక శోభ



అష్టలక్ష్మీ ఆలయంలోని అమ్మవారు

మూసీలో దూకి మహిళ ఆత్మహత్య



మహిళ మృతదేహం

బర్కత్‌పుర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మూసీలోకి దూకి గుర్తుతెలియని మహిళ ఆత్మహత్య చేసుకుంది. కాచిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

చాదర్‌ఘాట్ బ్రిడ్జి వద్ద శుక్రవారం సాయంత్రం సుమారు 45 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని మహిళ మూసీలోకి దూకింది. వాహనదారులు గుర్తించి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. కాచిగూడ పోలీసులు డీఆర్ఎఫ్ బృందంతో కలిసి బురదలో కూరుకుపోయిన మహిళా మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఆ మహిళ ఎవరు? ఎందుకు ఆత్మహత్య చేసుకుంది? అన్న వివరాలు తెలియాల్సి ఉన్నదని పోలీసులు తెలిపారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ వేడుకలు

● ఎంపీ ఈటల రాజేందర్

వనస్థలిపురం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ పండుగ అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం రాత్రి బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ హరిహర పురంకాలనీ కమ్యూనిటీ హాల్లో బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంపీ ఈటల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ వేడుకలన్నారు. తమ సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ గజ్జల మధుసూదన్‌రెడ్డి, నాయకులు కొత్త రవీందర్‌గౌడ్, కొ్ట్ర రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ సంబరాలలో ఎంపీ ఈటల రాజేందర్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

నేడు రావణ దహనం.. సిద్ధమైన రావణ బ్రహ్మ ప్రతిరూపం

మల్కాజిగిరి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రతిఏటా దసరా పండగ సందర్భంగా నిర్వహించే రావణ దహనంకు సర్వం సిద్ధమైంది. నేరేడ్‌మెట్ లోని డైట్‌కళాశాల సమీపంలో కళాభారతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిఏటా దసరా సందర్భంగా రావణమేళాను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు కటికెల నరేష్ తెలిపారు. సుమారు 30 అడుగుల రావణ బ్రహ్మ ప్రతిరూపాన్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్లను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రావణదహనం కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.


రావణ మేళాకు సిద్ధమైన రావణ బ్రహ్మ ప్రతిరూపం


శ్రీవారి కల్యాణ మహోత్సవంలో అర్చకులు

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): వనస్థలిపురంలోని ప్రసిద్ధ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం స్వామివారికి మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, శ్రీవారికి అష్టోత్తర శత రజిత కలశ పంచామృతస్నపన తిరుమంజనం 108 వెండి కలశములతో, మహాలక్ష్మి హోమం, సామూహిక విశేష కుంకుమార్చన, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ప్రత్యేక కల్యాణ మహోత్సవం, తిరువీధి ఉత్సవం(రథోత్సవం) శ్రీవారికి కల్యాణమహోత్సవం, అన్నప్రసాద వితరణ, మహానివేదన, తీర్థప్రసాద వితరణ, పవళింపుసేవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బీవీ పాపారావు, కె.సత్తయ్య, శ్రీధర్, రామలక్ష్మి పాల్గొన్నారు.


ఇన్‌చార్జి డీజీఎం నుంచి బాధ్యతలు తీసుకుంటున్న హస్మత్‌అలీ

మలక్‌పేట జలమండలి డీజీఎంగా హస్మత్ అలీ

ఓల్డ్‌మలక్‌పేట, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా హస్మత్‌అలీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇదే డివిజన్‌లో ఏఈగా పని చేయడం వల్ల డివిజన్‌లో ఉన్న సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే నేరుగా కానీ, ఫోన్ ద్వారా కానీ తెలియజేయాలని కోరారు. సమస్యలు లేని డివిజన్‌గా మార్చేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు డీజీఎంను కలిసి అభినందనలు తెలిపారు.


హయత్‌నగర్ డివిజన్ లక్ష్మీప్రియనగర్‌కాలనీలో రోడ్డుపైన పారుతున్న మురుగునీరు

హోటల్ యజమాని నిర్లక్ష్యం

రోడ్డుపై పారుతున్న మురుగునీరు

హయత్‌నగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ డివిజన్‌లోని లక్ష్మీప్రియనగర్ కాలనీలో రోడ్డుపైన మురుగు నీరు ప్రవహిస్తుంది. నెల రోజులుగా మురుగునీరు వల్ల స్థానికులు, వాహనందారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. స్థానికంగా హోటల్ నిర్వాహకుడు తన హోటల్ నుంచి వచ్చే మురుగునీరు రోడ్డు పైకి వదిలివేశాడు. దీంతో మురుగునీరు రోడ్డు వెంట పారి రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. అందులో నుంచి వాహనాలు వెళ్లడంతో గుంత మరింత లోతుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా డివిజన్ శానిటేషన్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హోటల్ నిర్వాహకుడిపైన చర్యలు తీసుకుని జరిమానా విధించాలని స్థానికులు కోరుతున్నారు.


గ్రీన్‌హిల్స్‌కాలనీలో దుర్గామాతను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సబితారెడ్డి, కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ తదితరులు


అల్మాస్‌గూడలో దుర్గామాతను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సబితారెడ్డి


సైదాబాద్‌లో విజయదుర్గామాతను దర్శించుకుంటున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు


బడంగ్‌పేట్‌లో శరన్నవరాత్రి వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ తదితరులు

భక్తి పారవశ్యంతో శరన్నవరాత్రి ఉత్సవాలు

జోన్‌బృందం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను ప్రజలు వివిధ కాలనీలు, బస్తీలు, ఆలయాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్‌కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితారెడ్డి దర్శించుకుని ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాలలో విజేతలకు జగిని శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతారెడ్డి, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, రాంనర్సింహగౌడ్, శ్రీనివాస్, సాజిద్ పాల్గొన్నారు. గ్రీన్‌హిల్స్‌కాలనీ కమ్యూనిటీహాల్‌లో ప్రతిష్ఠించిన అమ్మవారిని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్‌గౌడ్, చిట్టెడి పుష్పలతరెడ్డి, లింగస్వామిగౌడ్, వేణు, రాఘవరెడ్డి, నర్సింహారావు, సుబ్బారావు, శంకర్‌రెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు. అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్‌తో పాటు పలు ప్రాంతాల్లో నెలకొల్పిన దుర్గామాతలను మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి, బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్మన్‌ఘాట్ మాధవనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాతకు కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ మాజీ ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.


గడ్డిఅన్నారంలో దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ నరేష్, పక్కన మైత్రీ కమిటీ కన్వీనర్ లింగాల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు


సైదాబాద్ బస్తీ అమ్మవారి ప్రత్యేక పూజలో బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి రవణ్‌సింగ్ తదితరులు


మాధవనగర్‌కాలనీలో దుర్గామాతకు పూజలు చేస్తున్న హనుమాన్ ఆలయ మాజీ ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి తదితరులు


కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌లో దసరా సందర్భంగా ఆయుధపూజలో ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది


గ్రీన్‌హిల్స్‌కాలనీ కమ్యూనిటీ హాల్‌లో అమ్మవారిని దర్శించుకున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఉపేందర్‌రెడ్డి తదితరులు


సరూర్‌నగర్ వెంకటేశ్వరకాలనీ వ్యాయామశాలలో ఆయుధపూజ నిర్వహిస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు


జీవనజ్యోతి సంఘంలో చండీ హోమంలో ఆలయ ఛైర్మన్ కొరుదు అమరేశ్వర్ తదితరులు

విధులు నిర్వర్తించే చోట ఒత్తిడిని దూరం చేసుకునే వీలు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సైకియాట్రిస్టు డాక్టర్ శాంతిమోహన్

కొత్తపేట, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): విధులు నిర్వహించే చోట ఒత్తిడిని దూరం చేసుకునే వీలుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సైకియాట్రిస్టు డాక్టర్ శాంతిమోహన్ తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొత్తపేటలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) వారు విధులు నిర్వహించే చోట మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది అనే అంశంపై వైద్య సిబ్బందికి, ఏఎన్ఎంలకూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సైకియాట్రిస్టు డాక్టర్ శాంతిమోహన్ మాట్లాడుతూ పనిచేసే చోట ఒత్తిడికి లోనుకావడం సర్వసాధారణమయిందని, కొన్ని సూచనలు పాటిస్తే ఒత్తిడిని దూరం చేసుకోవచ్చన్నారు. సాధ్యమైనంత వరకు విధులు నిర్వర్తించే చోట తలెత్తే పని సంబంధిత అంశాలను అక్కడే ముగించాలని సూచించారు. పనిచేసే కార్యాలయంలో చోటు చేసుకునే అంశాలను ఇంటి వద్ద ప్రస్తావించరాదన్నారు. ఒత్తిడి తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నపుడు పై అధికారికి విషయాన్ని వివరించాలని అలా సంప్రదిస్తే ఆ అధికారి పాజిటివ్‌గా స్పందించవచ్చని పేర్కొన్నారు. ఒత్తిడి అంశాన్ని సన్నిహితంగా ఉంటూ నమ్మదగిన వ్యక్తితో పంచుకోవచ్చన్నారు. అలా చేయడంతో ఒత్తిడి నుంచి ఉపశమనం పొంది, కొత్తగా ఆలోచిస్తూ నెగెటివ్ ఆలోచనలను దూరం చేసే వీలుందని తెలిపారు. ఇంకా తీవ్ర ఒత్తిడి దూరం కావడం లేదని భావిస్తే మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించవచ్చన్నారు.


మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడంపై మాట్లాడుతున్న జిల్లా సైకియాట్రిస్టు డాక్టర్ శాంతిమోహన్

ఉచిత కౌన్సెలింగ్ కోసం టెలీ మానస్

మానసిక ఒత్తిడిలో ఉన్న వారు, పలు రకాల ప్రయత్నాల్లో విజయం సాధించలేని వారూ, మద్యానికి బానిసలై తాగుడు మానేయలేనివారు, ఇతర మానసిక సమస్యలతో సతమతమయ్యే వారు సైతం ఉచిత కౌన్సెలింగ్ కోసం తెలంగాణ ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ వారి టెలీ మానస్ టోల్ నెం. 14416లో సంప్రదించాలని వక్తలు సూచించారు. ఈ నెం.లో 24గంటలూ మానసిక ఆరోగ్య సేవలు/సూచనలూ అందించే నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. ఒత్తిడి జయించాలని మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వక్తలు వెల్లడించారు. కార్యక్రమంలో నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ సీఈఓ డా.కౌశిక్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.కే. వెంకట్‌నరేష్, యూపీహెచ్‌సీ వైద్యాధికారి పావని, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పద సంచాలన్

సైదాబాద్, అక్టోబర్ 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) శుక్రవారం చంపాపేటలోని మంద నర్సింహారెడ్డి గార్డెన్‌లో విజయదశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని సంఘ్ సభ్యులు యూనిఫారంలో చంపాపేటలో పథ సంచాలన్(రూట్ మార్చ్) నిర్వహించారు. దారిపొడవునా కార్పొరేటర్ జంగం శ్వేత ఆధ్వర్యంలో మహిళలు సభ్యులపై పూలు చల్లారు. ఈ ర్యాలీకి ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలలో ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, భాగ్ సంఘ చాలక్ జిగ్దారి దయానంద్, గుర్రాల మదన్ మోహన్‌రెడ్డి, బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చంపాపేటలో నిర్వహించిన పథ సంచాలన్ (రూట్‌మార్చ్)లో పాల్గొన్న రాష్ట్రీయ స్వయం సేవకులు

చంపాపేట : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్వహించిన విజయదశమి మహోత్సవంలో భాగంగా శుక్రవారం చంపాపేట డివిజన్‌లోని పలు కాలనీలలో రాష్ట్రీయ స్వయం సేవకులు పథ సంచాలన్(రూట్‌మార్చ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ దిల్‌సుఖ్‌నగర్ బాగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్‌లోని చంపాపేట గాంధీచౌరస్తా, మారుతీనగర్‌కాలనీ, యాదగిరినగర్‌కాలనీ, దుర్గాభవానీనగర్‌కాలనీ, ఎస్‌జీఆర్‌కాలనీల మీదుగా వందలాది మంది స్వయం సేవకులు రూట్‌మార్చ్‌ను నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ప్రారంభించి 99సంవత్సరాలు పూర్తి చేసుకొని 100వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఒక సామాజిక పరివర్తన సాధించడానికి యోజన చేస్తుందని కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో సంఘ్ సభ్యులు

ఘనంగా ప్రత్యంగిరాదేవి నవరాత్రి ఉత్సవాలు

ఎల్‌బీనగర్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఆర్‌కేపురంలోని కుర్తాళం పీఠం ఆదిపరాశక్తివారాహి సమేత ప్రత్యంగిరాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం విశేష ద్రవ్యాలతో అభిషేకం అనంతరం మహిళలు కుంకుమార్చన, బాలపూజ, సువాసిని పూజలు నిర్వహించారు. ఉన్నత విద్య కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేన, కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, సినీనటి రజితలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వారికి ఆలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్ సువర్ణలత దంపతులు స్వాగతం పలికి అమ్మవారి ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో విఠల్‌శర్మ, నిఖిల్‌శర్మ, అరుణ, హేమ, విజయలక్ష్మి పాల్గొన్నారు. విజయదశమి సందర్భంగా శనివారం ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం శమీపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు.


ప్రత్యంగిరాదేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న ఉన్నత విద్య కమిషనర్ దేవసేన, సినీనటి రజిత